# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్

**నాణ్యతా ప్రమాణాల్లో విశ్వవిద్యాలయం ఆదర్శంగా నిలిచిందని ప్రశంసించిన ఆడిటింగ్ బృందం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నం




దుకు గాను ఐఎస్ఓ 21001:2018 ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ మానేజ్మెంట్ సిస్టం, ఐఎస్ఓ 50001: 2018, ఎనర్జీమేనేజ్మెంట్ సిస్టం ఐఎస్ఓ 14001:2015 ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ సిస్టంతో పాటుగా, గ్రీన్ జోన్ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు కూడా లభించింది. ఏప్రిల్ 16, 17తేదీలలో జరిగిన ఆడిట్‌లో విశ్వవిద్యాలయం యొక్క అన్ని అకడెమిక్, పరిపాలనాశాఖలు నాణ్యతా ప్రమాణాలను అత్యుత్తమంగా పాటిస్తున్నాయని ఆడిటింగ్ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. హెచ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆలపాటి

మిగతా 2లో


18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం | 18 ఏప్రిల్ 2025 | పేజీలు 9


# వర్మ నర్సింగ్ కాలేజీలో విద్యార్థునులకు లైంగిక వేధింపులు

**దిశ యాప్ ద్వారా ఫిర్యాదు చేసిన విద్యార్థునులు**

**జరిగిన సంఘటనపై విద్యార్థులను విచారించగా విస్తు పోయిన వాస్తవాలు**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి లీలామహల్ పరిధిలో ఉన్న వర్మ నర్సింగ్ కళాశాలలో 90 మంది పైగా విద్యార్థునులు నర్సింగ్ కోర్సును అభ్యసిస్తున్నారు. ఈ కళాశాల కరస్పాండెంట్ గోవిందరాజులు వర్మ విద్యార్థునులకు కనీస మౌలిక వసతి సౌకర్యాలు కల్పించకపోవడంతో, కొంతమంది విద్యార్థినిలను రాత్రి సమయంలో మద్యం సేవించి, కళాశాలలోకి విచ్చేసి అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. దీంతో విసుగు చెందిన నర్సింగ్ విద్యార్థునులు దిశ యాప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో గురువారం అలిపిరి పోలీసు వారు ఫిర్యాదు అందుకుని కరస్పాండెంట్ గోవిందరాజుల వర్మని అదుపులోకి తీసుకొని, ప్రభుత్వ జిల్లావైద్య అధికారులకు తెలియజేసి కళాశాలకు విచ్చేసి విద్యార్థునులను జరిగిన సంఘటనపై విచారించగా, కళాశాలలో విద్యార్థునులే రోజు వంట చేసుకునే వారమని, కళాశాలలో రూమ్స్, బాత్రూంలు శుభ్రపరచడానికి ఎటువంటి సిబ్బంది లేరని, కనీసం రాత్రిపూట కాపలాదారుడు లేరని, సీసీ కెమెరాలు కూడా లేవని, టీచింగ్ స్టాఫ్, ప్రాక్టికల్ ల్యాబ్

మిగతా 2లో



# వెలుగులో కుంభకోణం

**డ్వాక్రా సంఘాల సొమ్ము స్వాహా చేసిన వీఓఏ**



**సంఘాల రుణ వాయిదాల డబ్బులు పక్కదారి**

**రూ.10 లక్షలకుపైగా మింగేసినట్టు ఆరోపణలు**

**అధికారులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళలు**

**పెద్దకూరు, మేజర్‌న్యూస్:** డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలకు సంబంధించి వాయిదాల చెల్లింపునకు సభ్యుల నుంచి నెలనెలా వసూలు చేసిన సొమ్మును బ్యాంకుకు జమ చేయకుండా స్వాహాచేశారు.దాదాపు రూ. 10లక్షల పైగా మింగేసిన వెలుగు వీవోఏ (విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్) వ్యవహారం స్థానికంగా కలకలం రేపింది. బాధిత మహిళలంతా వ్యవసాయ కూలీ కుటుంబాలకు చెందిన వారు కావడం, అక్షరజ్ఞానం లేనివారు కావడంతో వీఓఏ మోసగించినట్టు సమాచారం. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడడంతో మండలంలోని పునబాక పంచాయతీలోని 3వసంఘం బంధంలోని వినాయక గ్రూప్, వెంకటేశ్వర గ్రూప్, లక్ష్మి గ్రూప్ సభ్యులు అయోమయం చెందుతున్నారు. అనంతరం వెలుగు అధికారులను, పోలీసులను ఆశ్రయించారు. బాధిత డ్వాక్రాసభ్యులు చెప్పిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పునబాక

మిగతా 2లో

# రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ప్రభుత్వ భూములను పరిరక్షించండి**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేకశ్రద్ధతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ జేసీ జి.విద్యాధరి, డీఆర్ఓ కె.మోహన్ కుమార్‌లతో కలిసి ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్లతో వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పట్టా లేని భూమికి అనుభవ పత్రం కలిగిన వారికి ప్రభుత్వ భూమి రెగ్యులరైజేషన్ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం జిఓనెం.30ని తీసుకువచ్చిందని, ఈ ఉత్తర్వుల ద్వారా పట్టాలేని భూములను డిసెంబర్ 2025 లోపు క్రమబద్ధీకరణకు ప్రజలకు అవకాశం కల్పించిదన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఆర్ఓఆర్ సమస్యలు అధికంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి ఆర్డీఓలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వారికి కేటాయించిన




మిగతా 2లో

# ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు భేష్

**16వ ఆర్థిక కమిషన్ బృందం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తూకివాకంలోని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు బాగుందని 16వ ఆర్థిక కమిషన్ బృందం కితాబిచ్చారు. గురువారం ఉదయం తూకివాకం నందలి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ (చెత్త నుండి సంపద కేంద్రం)ను పరిశీలించిన 16వ ఆర్థిక కమిషన్ బృంద సభ్యులు రిత్విక్ పాండే, అన్నే జార్జ్ మ్యాథ్యూ, కేకే మిశ్రా, అభయ్ మీనన్, ఆదిత్య పంత్, అమృత తదితర సభ్యులు పరిశీలించగా సదరు ప్లాంట్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, తడి చెత్త నిర్వహణ కంపోస్టు, బయో మెథనైజేషన్ ప్లాంట్, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ తదితర యూనిట్ల గురించి ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, జే.నివాస్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తిరుపతి మున్సిపల్ కమిషనర్ మౌర్య పలు అంశాలు వివరించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా సుస్థిర వ్యవస్థ ఏర్పాటుతో చెత్త నుండి సంపద తయారీ

మిగతా 8లో



## శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

శివయ్య విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజనీ, ఐఎస్ఓ డైరెక్టర్ ప్రొఫెసర్ త్రిపురసుందరిలకు ఐఎస్ఓ సర్టిఫికేట్‌ను అధికారికంగా అందజేశారు. ఆడిటింగ్ ప్రక్రియ అనంతరం మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అన్ని విభాగాలు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో పని చేస్తున్నాయనీ, డాక్యుమెంటేషన్, విధానాల అమలు, పరిపాలనా వ్యవస్థలో అద్భుతమైన సౌకర్యాలు ఉన్నాయనీ ,ఇది నిజంగా ఆదర్శ విద్యా సంస్థ అని ఆయన ప్రశంసించారు. పురస్కరించుకుని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఉమ స్పందిస్తూ, ఈ గుర్తింపు బోధనా బోధనేతర సిబ్బంది సమిష్టిగా పనిచేసిన ఫలితమేనాని, ఇది భవిష్యత్‌లో మరింత నాణ్యతాభివృద్ధికి ప్రోత్సాహకరంగా నిలుస్తుందన్నారు.

## బాలికలకు హెల్త్ చెకప్ కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ బాలికల హై స్కూల్ నందు ఆర్‌బిఎస్‌కే కార్యక్రమంలో భాగంలో 6వతరగతి నుండి 10వ తరగతి వరకు పిల్లలకు బాలల సమగ్ర ఆరోగ్య పథకం లో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థికి హెల్త్ చెకప్స్ చేయడం జరిగినది. ఇందులో ప్రతి ఒక్కరికి బరువు ఎత్తు అలాగే పెరుగుదల లోపం విటమిన్ల లోపం వయసుకు తగిన బరువు ఎత్తు మానసిక స్థితి మొదలగు వాటిని పరీక్షించి వాటిలో ఏ విధమైనటువంటి లోపాలు ఉన్నా హయ్యర్ ఇన్స్టిట్యూట్ కు రిఫర్ చేయడం జరుగు తుంది. గురువారం సుమారు 200 విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయడం జరిగినది. అలాగే ఐరన్ లోపం అయోడిన్ లోపం విటమిన్ లోపం మొదలగు వాటిని పరీక్షించడం జరిగినది. ప్రతి గురువారము పిల్లలకు ఇచ్చు ఐరన్ మాత్రలను ప్రతి విద్యార్థినికి ఇవ్వడం జరిగింద న్నారు. అలాగే వారికి భోజనమునకు ముందు తప్పక ఆరు పద్ధతుల ద్వారా చేతులను శుభ్రం చేసుకున్న విధానమును తెలియజేసి ప్రతిరోజు ఈ పద్ధతులు పాటించిన తర్వాత మాత్రమే భోజనం చేయాలని చేతులను శుభ్రపరచినప్పుడు తప్పక సబ్బును ఉపయోగిం చాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్, హెల్త్ సూపర్వైజర్ ఉషాకుమారి, ఆరోగ్య సిబ్బంది ఆముదా, పార్వతి, కృష్ణవేణి, జయంతి, అనిలా, ఆశలు లత, షాహినా పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన ఎక్స్ టాటికా సంబరాలు

**కోట, మేజర్‌న్యూస్:** మండలం విద్యానగర్లోని నీతులు మల్లీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రారంభం అంధ ఎక్సకా సంబరాలు విద్యార్థుల యొక్క ఉత్రూతల మధ్య ఎంతో ఘనంగా జరిగాయి. ఈ రోజు జరిగిన కార్య క్రమంలో ప్రధానంగా విద్యార్థులకు జరిపిన సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, బృంద నృత్యం, సంగీత వాయిద్యాలు పాణీ, మిమిక్రి నాటకాలలో గెలుపొందిన విద్యార్థు లకు బహుమతులు అందుకేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన కళాశాల సంచాలకులబ డా వి.విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఒత్తిడికి తట్టుకోవాలంటే క్రీడలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పింక్ బస్ సర్వీస్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**కోట మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకన్న పాలెం గ్రామంలో గురువారం క్యాన్సర్ గుర్తింపుకు పింక్ బస్సు సర్వీసులు చేపట్టారు. వెంకన్నపాలెం సచివాలయం వద్ద పింక్ బస్ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వెంకన్నపాలెం, తిమ్మనాయుడుపాలెం, వీరారెడ్డి సత్రం, తాడితోపు గ్రామాలకు చెందిన 46 మందికి పరీక్షలు నిర్వహించారు. తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో ఆంకాలజీ డిపార్ట్మెంట్‌కి చెందిన డాక్టర్ హరిత మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలోని గుర్తించడం ద్వారా పూర్తిగా నివారించి సాధారణ జీవితం గడపవచ్చు అన్నారు. పురుషుల్లో పొగాకు ఉత్పత్తుల వల్ల గొంతు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, గర్భాశ క్యాన్సర్లు ప్రాథమిక దశలోని గుర్తించడం ద్వారా సమర్థవంతంగా అరికట్టవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్,పంచాయతీ సెక్రటరీ సుమలత, రాజశేఖర్, ఏఎన్ఎం నిరోషా, ఆశావర్కర్ వసంత, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వెలుగులో కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

పంచాయతీలోని 22 పొదుపు గ్రూపులో ఉన్నాయి. వీటిలో వినాయక పొదుపు గ్రూపు నుండి రుణం రికవరీ కింద ఐదు లక్షల ఇరవై మూడు వేలు, పొదుపు క్రింద 50,000 శ్రీనిధి కింద 30,000 అలాగే వెంకటేశ్వర పొదుపు గ్రూపు నుండి రుణం రికవరీ కింద రెండు లక్షల ఇరవై ఆరు వేలు, పొదుపు క్రింద 15000 శ్రీనిధి కింద 61,000 అదేవిధంగా లక్ష్మీ పొదుపు గ్రూపు కింద శ్రీనిధి డబ్బులు 2,69,000 మొత్తం సుమారు పది లక్షలకు పైగా స్వాహా చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన ఈగ వెంకటలక్ష్మి సుమారు 10 ఏళ్లకు పైగా వీఓఏగా కొనసాగుతుంది. గత కొంతకాలంగా తల్లిదండ్రులతో కలిసి శ్రీకాళహస్తిలో పట్టణంలో నివాసం ఉంటుంది. అయితే ప్రతి నెల పొదుపు చెల్లింపులు, బ్యాంకు రుణం రికవరీ, శ్రీనిధి రికవరీ గ్రూపు సభ్యుల నుండి నేరుగా వివోఏ వసూలు చేసి బ్యాంకులో జమ చేస్తున్నట్లు అందుకు సంబంధించిన రసీదులు జాగ్రత్తగా భద్రపరుస్తున్నట్లు పొదుపు మహిళలను నమ్మించింది. గ్రామంలోని ఎక్కువ మంది పొదుపు మహిళలు జీవనోపాధి కోసం సమీప ప్రాంతాల్లోని పరిశ్రమల్లో రోజు వారి పనులకు వెళ్లేవారు. అందువల్ల పెళ్ళకూరులో ఉన్న బ్యాంకుకు వచ్చి వెళ్లే సమయం లేకపోవడంతో ఇక్కడ మహిళలంతా వివోఏ పై నమ్మకంతో గత కొంత కాలంగా ఇదే తంతు కొనసాగుతుంది.



అయితే ఇటీవల జరిగిన ఓపొదుపు సంఘం సమావేశంలో ఆడిట్ నిర్వహించడంతో విఓఏ అవినీతి బయటపడింది. దాంతో వినాయక గ్రూపుకు 3 లక్షల 50 వేలు ఆమె నుండి రికవరీ చేయించారు. దాంతో తక్కిన గ్రూపులైన వెంకటేశ్వర, లక్ష్మి పొదుపు సంఘాలు కూడా చెల్లింపుల మొత్తాలు బ్యాంకులో జమచేసిన నగదుపై ఆరా తీశారు. అప్పుడు వివోఏ నిర్వహకం బయటపడటంతో మహిళలంతా పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వెలుగు ఏపిఎం హేమమాలినేని వివరణ కోరగా పొదుపు మహిళలు వివోఏల మధ్య కొనసాగిన లావాదేవీలపై తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. పొదుపు సంఘాల అధ్యక్షులు నేరుగా బ్యాంకుకు వెళ్లి జమ చేయాలని వివో ఏలకు డబ్బులు ఇవ్వద్దని అనేక పర్యాయాలు సూచించినప్పటికీ కొందరు ఇలా మోసపోతున్నట్లు ఆమె చెప్పారు. ఈ విషయమై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వర్మ నర్సింగ్ కాలేజీలో విద్యార్థునులకు లైంగిక వేధింపులు

(మొదటిపేజీ తరువాయి)

లేదని, కరస్పాండెంట్ రాత్రిపూట మద్యం సేవించి కొంతమందితో అస్సభ్యకరంగా ప్రవర్తించే వారిని, విద్యార్థునులు వర్మ నర్సింగ్ కళాశాలలో జరిగిన సంఘటనపై విస్తు పోయే నిజాలు వెల్లడించారు. అనంతరం డిఎంహెచ్వో అధికారులు విద్యార్థునులకు భరోసా ఇస్తూ మీకు ఎటువంటి ఇబ్బందు లేకుండా పరీక్షలకు హాల్ టికెట్ ఇస్తామని, అలాగే ఇతర నర్సింగ్ కళాశాలలకు విద్యార్థునులను పంపడానికి ప్రభుత్వానికి తెలియజేస్తామని, వర్మ నర్సింగ్ కళాశాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.




## రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

మండలాలలో భూ అలినేషన్, అసైన్మెంట్ భూమి, రెగ్యుల రైజేషన్, ఆర్ఓఆర్, 22 ఏ, వెబ్ లాండింగ్, రీసర్వే



సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. తహశీల్దార్‌లు వారి పరిధిలో గల గ్రామాల వారీగా సంబంధిత వీఆర్ఓలతో వెబ్ ల్యాండ్ కరక్షన్‌లు, రెవెన్యూ సంబంధిత సమస్యల పై సమీక్షలు నిర్వహించడం ద్వారా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. వెబ్ ల్యాండింగ్ కరక్షన్‌లు చేసే సమయంలో తహశీల్దార్‌లు రికార్డులను పరిశీలించడంతో పాటు క్షేత్ర స్థాయిలో పరిశీలించిన అనంతరం చర్యలు చేపట్టాలన్నారు. రీ సర్వే పురోగతికి సంబంధించి విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్‌లతో తరచూ సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ వర్క్ షాపులో చిత్తూరు, పలమనేరు, నగరి, కుప్పం, ఆర్డిఓలు శ్రీనివాసులు, భవానీ, భవానీ శంకరీ, శ్రీనివాసులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు ఏరియా హాస్పిటల్ నూతన కమిటీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ పలమనేరు ఏరియా హాస్పిటల్ నందు సర్వసభ్య సమావేశం డి విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని విభాగాలలో ఈ హాస్పిటల్ నమోదు కు డీఈవోలను నియమించాలి. పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ వేతనాలు చెల్లించాలి. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 35 రోజులు సాధారణ సెలవులు మంజూరు చేయాలి. 12వ పిఆర్సి కమిటీ చైర్మన్ నియమించి, 36శాతం ఇంటీరియమ్ రిలీఫ్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.గిరిబాబు, జిల్లా అధ్యక్షుడు కే. వెంకటేశు , జిల్లా కార్యదర్శి ఏ.రాధ, కోశా అధికారి నిజాముద్దీన్ ఎన్నుకున్నారు.ఈ నూతన కమిటీలో గౌరవ అధ్యక్షులుగా ఏ. రాధ, ల్యాబ్ టెక్నీషియన్, అధ్యక్షులు విజయ్ కుమారి,హెడ్ నర్స్, కార్యదర్శి ఎస్ శబ్రీన్ తాజ్ స్టాఫ్ నర్స్,కోశాధికారి జయశ్రీ,ల్యాబ్ టెక్నీషియన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నళిని స్టాఫ్ నర్స్, వైస్ ప్రెసిడెంట్‌లుగా వి.మాధవి లత హెడ్ నర్స్,వి. హేమలత. స్టాఫ్ నర్స్, జాహ్నవి స్టాఫ్ నర్స్,ప్రభారెడ్డి స్టాఫ్ నర్స్, సుకుమారి స్టాఫ్ నర్స్,ఈ. జాఘదేశ్వరి టిబి హెచ్.వి, డిప్యూటీ సెక్రటరీ హిమజ ఫార్మసీ ఆఫీసర్. జాయింట్ సెక్రటరీలుగా రుక్మిణి స్టాఫ్ నర్స్. సుమంత్ ఫార్మసీ ఆఫీసర్ రెడ్డిమనోహర్, రేడియోగ్రాఫర్. కళావతి ల్యాబ్ టెక్నీషియన్ కోమల కౌన్సిలర్, ఈసీ మెంబర్లుగా శిల్ప, గంగాభవాని, గాయత్రి, రేఖ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీ మూడు సంవత్సరాలు కాలపరిమితి అని తెలియజేశారు.



## రోగులకు పండ్లు పాలు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర సిజిసి సభ్యులు నేదురుమల్లి పద్మనాభ రెడ్డి 94 జయంతి సందర్భంగా మండల వైఎస్ఆర్సిపి కమిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. వాకాడులోని నేదురు మల్లి నివాసంలో పద్మనాభరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. మండల వైఎస్ఆర్సిపి పెళ్లూరు కోటీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పద్మనాభ రెడ్డి లేనిలోటు పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన చూపించిన దారిలో వైఎస్ఆర్సిపి నాయకత్వం పనిచేస్తుందన్నారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానవైద్యాధికారి రోహిత్ జేమ్స్, వైఎస్ఆర్ సీపీ నాయకులు నెల్లూరు పెంచల రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అజయ్ కుమార్ ఉన్నారు.



## ఉమాపతి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 4వవార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ఉమాపతి ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. ఉమా పతి కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ దేవ స్థానం బోర్డు మెంబర్ పంతులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, నియోజకవర్గ డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు శంకర్. కంత ఉదయ్ కుమార్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, యువత అధ్యక్షులు సురా సురేష్, రాజా, శేఖర్, సుధాకర్, ప్రభాకర్, సుభాష్, రాజేంద్ర, నరేంద్ర, సుబ్బమ్మ, భారతమ్మ, మేరమ్మ, జయశంకర్, అస్లాం, కామి వెంకటేశ్వర్లు, మాజీ బోర్డు మెంబర్ మున్నా రాయల్, గణేష్, మురళి యాదవ్, కిరణ్, మొద్దు ముడి రవి, ఫజల్, జుమ్లేష, బావాజీ, జీవీకే రెడ్డి, స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ కార్తీక్, యాకూబ్, సతీష్, సూరి, దినేష్, సురేష్, గోవర్ధన్, దేవ పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎన్ఎంయు ఏ కుప్పం డిపో అధ్యక్ష, కార్యదర్శులు మునస్వామి, ఈ.జయపాల్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగు లు తమ డిమాండ్లను ప్లే కార్డుల ద్వారా ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమాన్ని తెలియజే శారు. వారు మాట్లాడుతూ 1/2019 భద్రతా సర్క్యులర్‌ను అమలు చేయాలని, ఉద్యోగులకు డబుల్ డ్యూటీ అమౌంట్ పెంచాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థ ద్వారా వేతనాలు పెంచాలని, ఉద్యోగులపై విధించే అక్రమ సస్పెన్స్, రిమూవల్స్ ఆపాలని, పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలని, 4 సంవత్సరాలుగా ఆగిపోయిన అన్నీ క్యాటగిరీల్లో ప్రమోషన్లు ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు ఇవ్వాలని, నాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీవితం చెల్లించాలని, ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్దరించాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో సంయుక్త కార్యదర్శి జి.మునెప్ప, రమణ, డిపో వైస్ ప్రెసిడెంట్ కుమార్, సహాయ కార్యదర్శులు నారాయణ, శ్రీనివాసులు, కోశాధికారి నవీన్, ప్రచార కార్యదర్శులు యం. బాలకృష్ణ, భాస్కర్, ప్రసన్న, గ్యారేజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్, గ్యారేజ్ కార్యదర్శి జి. రహంతుల్లా, సంయుక్త కార్యదర్శి వి. జయశంకర్, ప్రచార కార్యదర్శి డి.అరుణ్, రామచంద్ర, సి.సి.యస్ సభ్యులు వి.మోహన్, క్లర్కులు యం.చంద్రా నాయక్, వెంకటయ్య, జె.వి.రమణ పాల్గొన్నారు.



## చాయాపురంలో శని త్రయోదశి పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయలచెరువుకు సమీపంలోని చాయాపురంలో వెలసి ఉన్న శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చకులు ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శని త్రయోదశి సంద ర్భంగా శని భగవానునినీ ఉదయం ఐదు గంటలకి సుప్రభాత సేవతో మేల్కొలిపారు. నిత్య పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తైలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. శని గ్రహ దుష్ప్రభావం నుంచి విముక్తి పొందటానికి భక్తులు నువ్వులను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి, దీపాలు వెలిగించారు. గణపతి హెూమం, నవగ్రహ దోష నివారణ, శాంతి హెూమాలు చేశారు. నిత్య అఖండ భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అభయ హస్త ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శని ప్రభావం గురించి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సందేహ నివృత్తి చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

**ఉపవిద్యా శాఖ అధికారి బాలాజీ**
**ఘనంగా నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం**

**తిరుపతి, ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ తెలిపారు. గురువారం కొర్లగుంట లోని నగరపాలక ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయు రాలు ఎం.జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షి కోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపవిద్యశాఖ అధికారి బాలాజీ, ఎంఈఓ 2 భాస్కర్‌నాయక్, అక్కారం పల్లి ఎంసిపిఎస్ స్కూల్ హెచ్ఎం హరిప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉప విద్యాశాఖ అధికారి బాలాజీ మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందని, నాణ్యమైన విద్యను బోధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయు లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. పిల్లలను పాఠశాలలకు విధిగా పంపే అలవాటును తల్లిదండ్రులు అలవర్చుకోవాలని, పాఠశాల ఆవరణం లోకి వచ్చిన తర్వాత వారికి విద్య బుద్ధులను నేర్పడం మా ఉపాధ్యాయుల వంతు అని చెప్పారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి టు భాస్కర్ నాయక్ మాట్లాడుతూ మొదటినుంచి కొర్లకుంట నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో ఎక్కువమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, విద్యార్థులకు అనుగుణంగా బోధన పద్ధతులను ఉపాధ్యాయులు బోధిస్తున్నారన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడేందుకు ఆటల పోటీలు ప్రతిరోజు సాయంత్రం ఒక గంట పాటు నిర్వహించడం ఎంతో అభినందనీయ మన్నారు. పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపా ధ్యాయురాలు ఎం జ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గత వారం రోజులుగా విద్యార్థులకు క్రీడలతోపాటు సంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జీవిత, విజయవాణి ప్రింటర్స్ ,విద్యాసంస్థల ప్రతినిధి మౌనిక ఆర్థిక సహకారం తో విద్యార్థులకు నోట్ బుక్స్, స్టోరీ బుక్స్ వితరణ చేయడం జరిగింది. అంగన్వాడి ఉపాధ్యాయురాలు శాంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలవార్షికోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక కాకా తోపులో ఉన్న ఎంపీపీ ఎస్ ఉర్దూ పాఠశాలలో యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు మండలంలో ని ఉపాధ్యాయులు విద్యా ర్థినీ విద్యార్థులు పాఠశాల యొక్క ఉత్సాహభరిత వాతా వరణంలో ఉత్తేజ భరితంగా జరిగింది. పాఠశాలలో వార్షికోత్సవ సభలో ప్రధా నోపాధ్యాయులు ఏ.మునాఫ్ మాట్లాడుతూ మన పాఠశాల యొక్క ఒక సంవ త్సరం విజయాలను ప్రతిభను జరుపుకోవడం కోసం మనం ఇక్కడ సమావేశ మయ్యామన్నారు. విద్యార్థుల యొక్క అద్భుతమైన ప్రదర్శనలను చూసి, వారి ప్రతిభను అభినందించడానికి ఒక గొప్ప అవకాశం వచ్చిందన్నారు. ఈ వేడుక లో మన పాఠశాల యొక్క ఉపాధ్యాయులు, సిబ్బంది. విద్యార్థులు అందరూ కలిసి ఒక అద్భుతమైన రోజును గడుపుతున్నామన్నారు. మనందరం ఒకరి నొకరు ప్రోత్సహించుకోవడానికి భవిష్యత్తులో మరింత ముందుకు సాగడానికి ఒక మంచి అవకాశం వచ్చిందన్నారు. మళ్ళీ ఒకసారి, వార్షికోత్సవ శుభాకాంక్ష లు తెలియజేశారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.మునఫ్ పాఠశాల మధ్యాహ్న భోజన సిబ్బందికి, పాఠశాలలో పనిచేసిన ఆయాలకి, తనతోటి ఉపాధ్యాయులకు ఒక్కొక్కరికి రూ.12వేలు విలువ గల 5 ఉంగరాలను, రూ.5వేలు గల 4 వెండి చైనులు పలమనేరు మండల విద్యాశాఖ అధికారిని పి.లీలారాణి చేతుల మీదుగా అందరికీ అందించారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల యొక్క అభివృద్ధిలో భాగంగా పనిచేయుచున్న మధ్యాహ్న భోజన కార్మికులకు వంటవారికి సిబ్బందికి తనతో పనిచేయుచున్న ఉపాధ్యాయు లను ప్రధానోపాధ్యాయులు సన్మానించడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఎంఈఓను దృశ్యాలవతో సన్మానించారు. మండల ఉపాధ్యాయులు, యాసిన్ షరీఫ్, అన్సర్, ఎస్ సాలేహ, ఎంఈఓ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుల ఏ మునాఫ్ దంపతులను సన్మానించారు. మండల పాఠశాలలు నుంచి వచ్చిన ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు జయంతి, లతా,జరినబేగం, మోమిన్ షాహీబాను, పర్వీన్ బేగం, నవీన్ తాజ్, రవీంద్ర, సలీమ్ భాష తోపాటు సిఆర్పిలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొలమాసనపల్లె క్లస్టర్ పరిధిలోని 17ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎంపీపీఎస్ కొలమాసనపల్లె సౌత్ పాఠశాలలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖ అధికారాణీ లీలారాణి, హాజరైనారు. కొలమసన పల్లె క్లస్టర్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఈశ్వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు అయిన ఎం.పీ.పీ సాకేవూరు పాఠశాలలో పనిచేస్తున్న జయలక్ష్మి ఎంపీపీ ఎస్.కొలమాసనపల్లె సౌత్ పాఠశాలలో పనిచేస్తున్న త్రిలోక్‌చందును శాలువాతో సత్కరించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్సి జాయింట్ సెక్రటరీ భాస్కర్ యాదవ్, సిఆర్పి రెడ్డమ్మ, సిఆర్సి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్‌కు అంతరాయం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పలు ప్రాంతా ల్లో శుక్రవారం కొత్త 11కెవి లైన్, కొత్త పోల్స్ ఏర్పాటు, మరమ్మత్తుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం కలుగు తుందని విద్యుత్ శాఖ నాయుడుపేట పట్టణ ఏఈఈ ఎన్ శివశంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 1గంటల వరకు, 2నుండి 5 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందన్నారు. నాయుడుపేటలోని 786 రఫీ వీధి, మంగపతి నాయుడు నగర్,రజకుల కాలనీ ప్రాంతాలల్లో విద్యుత్ అంతరాయం కలుగు తుందన్నారు. పట్టణ ప్రజలు,వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఆయన కోరారు.

## అక్రమ సస్పెన్షన్లను ఎత్తివేయాలి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజారవాణా శాఖలో అక్రమ సస్పెన్షన్‌లను, అక్రమ రిమూవల్‌లను వెంటనే ఎత్తివేయాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శి బిఎస్ బాబు తెలిపారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరుపతి డిపో ఎదుట ప్లకార్డులను చేతపట్టి నిరసన చేశారు. జిల్లా కార్యదర్శి బిఎస్ బాబు మాట్లాడుతూ 1/19 జీఓను అమలు చేయాలని, అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య సేవలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా మాజీ జోనల్ అధ్యక్షులు డివిఆర్ కుమార్ మాట్లాడుతూ ప్రజా రవాణా శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రోజురోజుకు నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సతీష్, రీజనల్ కమిటీ నాయకులు, తిరుపతి డిపో చైర్మన్ రమణయ్య, అధ్యక్షులు భాస్కర్, కార్యదర్శి దాము, తిరుమల డిపో ఎన్ఎంయు చైర్మన్ నేతాజీ, అధ్యక్షులు వివికె.నాయుడు, కార్యదర్శి రమణయ్య రఘుపతి ఉద్యోగులు పాల్గొన్నారు.



# శ్రీసిటీ డైకిన్ ప్లాంట్ ను సందర్శించిన డైకిన్ ఇండస్ట్రీస్ గ్లోబల్ ప్రెసిడెంట్

## - శ్రీసిటీ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ పట్ల ప్రశంస

**తడ (శ్రీసిటీ) మేజర్ న్యూస్:** డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రెసిడెంట్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నౌపుమీ టకేనాక గురువారం శ్రీసిటీలోని డైకిన్ ఇండియా తయారీ కేంద్రాన్ని సందర్శించారు. డైకిన్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.జె.జావా ఆయనకు ఆహ్వానం పలికారు. ప్లాంట్ పనితీరుపై సమీక్ష జరిపిన టకేనాక, ప్లాంట్ నిర్వహణ,



సాంకేతిక నైపుణ్యం, దీర్ఘకాలిక విస్తరణ ప్రణాళిక తదితర అంశాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా టకేనాక, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కొద్దిసేపు సమావేశమయ్యారు. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీ ఎదుగుదలను రవీంద్ర సన్నారెడ్డి ఈ సందర్భంగా టకేనాకకు వివరించారు. ముఖ్యంగా ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, సుస్థిరత ద్వారా ఈ ప్రాంతం యొక్క పారిశ్రామిక వృద్ధికి డైకిన్ అందించిన గణనీయమైన సహకారాన్ని ఆయన ప్రశంసించారు. శ్రీసిటీ పెట్టుబడిదారుల అనుకూల పర్యావరణ వ్యవస్థను ప్రశంసించిన టకేనాక, పారిశ్రామికవాడ స్థాయి, సామర్థ్యం, ఆధునిక మౌళిక సదుపాయాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు శ్రీసిటీ బృందం అందిస్తున్న సహాయ సహకారాల పట్ల స్పందించిన ఆయన, శ్రీసిటీలో మరింత విస్తరించడానికి డైకిన్ ప్రణాళికలను కలిగివుందని చెప్పాడు. పర్యటన పట్ల టకేనాకకు కృత్ఞతలు తెలిపిన డా. సన్నారెడ్డి, ఏసీ కంప్రెషర్‌లను ఉత్పత్తి చేయడానికి తైవాన్‌కు చెందిన రెచీ సంస్థ భాగస్వామ్యంతో డైకిన్ ఏర్పాటు చేస్తున్న నూతన తయారీ కేంద్రం, దేశంలో ఏసీ తయారీ హబ్ గా ఎదగాలన్న శ్రీసిటీ లక్ష్యానికి మరింత బలాన్ని చేకూరుస్తోందన్నారు. మంచి పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించాలన్న శ్రీసిటీ దృష్టికి సరితూగేలా సాంకేతిక, స్థానిక అభివృద్ధి ప్రాధాన్యతతో డైకిన్ పయనిస్తోందని వ్యాఖ్యానించారు.



# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల పరిధిలోని ఉషోదయ ప్రాంగణంలోని విజయవాడ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులను గురువారం పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన పోటీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు సాధించిన ట్యాబ్ గోల్డ్ మెడల్ సర్టిఫికెట్లను బహుకరించి అందరికీ అభినందనలు తెలిపారు. ఏజీఎం సురేష్, ఆర్ ఐ కె చక్రధర్, ప్రిన్సిపల్ కేసి ప్రతిమ అకాడమిక్ డీన్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.







# ముత్యాలమ్మ జాతరలో కనువిందు చేస్తున్న ముగ్గుల అలంకరణలో అమ్మవారు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ ముత్యాలమ్మ జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. జాతర మూడవ రోజు గురువారం శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారికి పలు రకాలు సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకించి విశేష పూజలు నిర్వహించిన దూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం శ్రీ ముత్యాలమ్మ ముగ్గు వేసి పలు పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గురువారం దేవస్థానం అధికారులు విశేషమైన పూజలు జరిపి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో ముగ్గులు. అలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. విశేషంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం మహిళలు. భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు.

# 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరైన మేయర్ ఎస్ అముద

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర మేయర్ ఎస్ అముద గురువారం తిరుపతిలో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ వనగడియా, సభ్యులు తిరుపతిలో రాష్ట్రస్థాయి మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, పురపాలక సంఘాల ఛైర్మన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ ఎస్ అముద హాజరయ్యారు. అర్బన్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి సంబంధించి ప్రతిపాదనలను మేయర్ ఫైనాన్స్ కమిషన్కు అందించారు. మెజారిటీ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించాలని విన్నవించారు. అంతకుముందు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ నిర్వహించిన మేయర్లు, ఛైర్మన్‌ల సమావేశంలోనూ మేయర్ పాల్గొన్నారు.






# యువ జనాభా ఆధారంగా పొదుపు. మెరుగైన సేవలు

## - ఆర్థిక సంఘం అన్ని నిపుణులు డాక్టర్ అరవింద్ పనాగారియా

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతదేశం గ్లోబల్ ఎకానమీ లో తదుపరి దశాబ్దం అనే అంశంపై ప్రముఖ ఆర్థిక నిపుణులు, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్. తొలి నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అయిన డా. అరవింద్ పనగారియా తమ అమూల్య సందేశం అందించారు. గురువారం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి ఐఐటీ తిరుపతిను సందర్శించి, హ్యూమానిటీస్. సోషల్ సైన్సెస్ విభాగం వారు నిర్వహించిన సమావేశంలో 16 వఆర్థిక సంఘం సభ్యులు ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్ గ్రోత్ మాజీ డైరెక్టర్ అయిన ప్రొఫెసర్ మనోజ్ పాండా, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అరవింద్ పనగరియా మాట్లాడుతూ భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా (వికసిత భారత్) మారే దిశగా ఎకానమీ స్థితిని విశ్లేషిస్తూ, ప్రస్తుతం అమెరికా డాలర్లలో 2,540 అయిన భారత జాతీయ ఆదాయం 8 రెట్లు పెరిగి, భారత్ మిడిల్ ఇన్‌కం నుండి హై ఇన్‌కం ఎకానమీగా మారాలని చెప్పారు. దీన్ని సాధించాలంటే, వచ్చే 24 సంవత్సరాల్లో సగటు వృద్ధిరేటు 7.8 శాతం ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండు దశాబ్దాలలో భారత్ ఎన్నో సంక్షోభాలను అధిగమించి 8%-%9 శాతం వృద్ధి రేటు సాధించిందని గుర్తు చేసి, భవిష్యత్తులో మరింత స్థిరమైన అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. భవిష్య త్తులో భారత వృద్ధికి మద్దతిచ్చే మూడు ముఖ్య అంశాలను ఆయన వివరించారు.



**తక్కువ ఆదాయం నుండి అధిక ఆదాయం వైపు మార్పు:** చైనా. కొరియా లాంటి దేశాలు మార్గాన్ని అనుసరించి, భారతదేశానికి అభివృద్ధికి అవకాశం ఉంది. డెమోగ్రాఫిక్ డివిడెండ్ యువ జనాభా ఆధారంగా ఎక్కువ పొదుపు, మెరుగైన సేవల అందింపు, ఉత్పాదకత పెరుగుతుంది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్కరణలు: ప్రజాస్వామ్యంలో సంస్కరణలు నెమ్మదిగా జరుగుతాయి కానీ, భారత్ పట్టుదలగా ముందుకు సాగుతోంది. అటల్ సెతు, కొత్త పార్లమెంట్ భవనం వంటి ప్రాజెక్టులు దేశ సామర్థ్యాన్ని చూపిస్తున్నాయని అన్నారు. తక్కువ ఉత్పాదకత కలిగిన మైక్రో ఎంటర్‌ప్రైజెస్ నుండి కార్మికులను ఎక్కువ ఉత్పాదకత కలిగిన రంగాల వైపు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. కాలుష్య నియంత్రణ శక్తి భద్రత కోసం పునరుత్పాదక ఇంధన వనరులను వాడడం ద్వారా, భారత్ సుస్థిర అభివృద్ధిని కొనసాగించవచ్చని చెప్పారు. రాబోయే దశాబ్దంలో భారతదేశం $9-10 ట్రిలియన్ ఎకానమీగా మారే అవకాశం ఉందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ ఐఐటీ తిరుపతిలో జరుగుతున్న మార్పులు, పరిశోధన నావీన్యానికి కేంద్రంగా రూపుదిద్దుకున్న ఈ మూడవ తరం ఐఐటీ పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ తిరుపతి యొక్క అధ్యాపకులు మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ విరామ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు హైకోర్టు న్యాయమూర్తి చక్రవర్తి, అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి సినిమా చిత్ర యూనిట్ హీరో ప్రదీప్ మాచిరాజు, హీరోయిన్ దీపిక పిల్లి ,ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, మాజీ మంత్రి రోజా, వైసిపి ఎమ్మెల్సీ కళ్యాణి, ఎస్టిమేట్ కమిటీ ఛైర్మన్ జోగేశ్వరరావులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శన అనంతరం రంగనాయ కుల మండపంలో వేదపం డితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.







# మహిళ ను చిత్రహింసలు పెట్టిన తిరుచానూరు పోలీసులు...

## ఎస్సై సాయినాథ్ చౌదరి, పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేయాలి.... మీడియా ఆశ్రయించిన బాధితురాలు...

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీసులే వారి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే ఇక సామాన్య ప్రజానీకానికి పోలీస్ స్టేషన్లలో న్యాయం జరుగుతుందా అని ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో బాధిత మహిళతో సాయి లక్ష్మి మీడియాతో మాట్లాడారు. తిరుపతి నగరంలోని సుందరయ్య నగర్ కు




చెందిన డి హేమలత పాచి పనులు చేసుకుంటూ కుటుంబ జీవనాన్ని గడుపుతోంది. ఈ నేపథ్యంలో తిరుపతి రూరల్ మండలం మంగళం కృష్ణవేణి యాదవ్ కాలనీలో ఒక స్థల వివాదంలో హేమలతను ఈనెల 14వ తేదీన తిరుచానూరు పోలీసులు తీసుకెళ్లారు. విచారణ పేరుతో హేమలత పై విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించడంతోపాటు అసభ్య పదజాలంతో తిట్టారని ఆరోపించారు. సిఐ సునీల్ కుమార్, ఎస్సై సాయినాథ్ చౌదరి అత్యుత్సాహం ప్రదర్శించడం తో అక్కడున్న మహిళా సిబ్బంది హేమలత ను విచారణ పేరుతో స్పృహ తప్పిపోయేలా కొట్టినట్లు పేర్కొన్నారు. విచారణ సమయంలో తన వద్దనున్న 23 వేల రూపాయల నగదును, సెల్ ఫోను ను పోలీసులు తీసుకున్నారని తెలిపారు. ఎస్సై సాయినాథ్ చౌదరి, పోలీసులు కొట్టిన దెబ్బలకు ఎడమ కాలు, ఎడమ చెయ్యి పనిచేయకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. హేమలతను స్టేషన్లో చిత్రహింసలకు గురిచేసి తీవ్రంగా గాయపరిచిన ఎస్సై సాయినాథ్ చౌదరి, పోలీస్ సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే తమకు జరిగిన అన్యాయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఏది ఏమైనా ప్రజల మన ప్రాణాలను కాపాడాల్సిన విచారణ పేరుతో మహిళలను పట్ల అనుచితంగా ప్రవర్తించడంతోపాటు గాయపరచడాన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. వెంటనే ఎస్ఐ సాయినాథ్ చౌదరి, పోలీస్ సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని ఐద్వ జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి డిమాండ్ చేశారు.



## టీటీడీ ఈఓను కలిసిన గంగమ్మ గుడి చైర్మన్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీధర్ మరియు సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు గురువారం కలిశారు. తిరుపతిలోని పద్మావతి అతిథి గృహంలో ఈవోను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను సన్మానించారు. వచ్చేనెల పలమనేరులో జరగనున్న గంగమ్మ జాతరకు టీటీడీ తరఫున సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు గంగమ్మ గుడి మాజీ చైర్మన్ అమ్ములు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్బిసి కుట్టి, జగన్, జనసేన నాయకులు అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## పద్మశ్రీ పద్మభూషణ్ అవార్డులకు దరఖాస్తుకు ఆహ్వానం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వము ప్రతి సంవత్సరము గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అందించబోవు అత్యున్నత పద్మ పురస్కారాలకై 2026వ సంవత్సరానికి పద్మ విభీషణ్ పద్మభూషణ్ పద్మశ్రీ అవార్డుల కొరకు అంతర్జాతీయ క్రీడల్లో అత్యున్నత ప్రతిభపాఠవాలు ప్రదర్శించిన క్రీడాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఎ బాలాజి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో ఉన్న వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేయుచున్న క్రీడాకారులు వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలుపుతు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మెయిల్ అడ్రస్‌కు మే నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పంపిన యెడల అర్హత గల క్రీడాకారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి సిఫారస్ కోసం పంపిస్తామని ఆయన తెలిపారు. అంతర్జాతీయ క్రీడల్లో ప్రతిభ పాఠవాలు చూపుతున్న జిల్లా క్రీడాకారులు తగిన గుర్తింపు కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు అర్హత గలవారు పద్మవిభూషణ్ పద్మభూషణ్ పద్మశ్రీ అవార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ప్రజల కోసమే ఆధార్ కేంద్రాల ఏర్పాటు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రజల అవసరాలను పరిగణలోనికి తీసుకుని ఐటీడీఏ ఆధ్వర్యంలోఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని నాయుడుపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నట్లు ఎంపీడీఓ సురేష్ బాబు వెల్లడించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద కార్యాలయ పనివేళల్లో ఆధార్ కు సంబంధించి అన్ని సేవలను సద్వినియోగం చేసుకోవచ్చునని వెల్లడించారు. ఇక్కడి ఆధార్ కేంద్రంలో పేరుమార్పులు, చేర్పులు, నూతన ఆధార్ కార్డులతో పాటు తదితర వాటిని నమోదు చేసుకోవచ్చునన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వారు ఈ ఆధార్ సేవలను వినియోగించుకోవచ్చునని ఎంపీడీఓ సూచించారు.

## విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యావిధానంలో నూతన మార్పులు తీసుకువచ్చి విద్యాభివృద్ధికి నడుం బిగించినట్లు మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీడీఓ సురేష్‌బాబు , అధ్యక్షతన ఎంఈఓ -1 శాంతి, సీడీపీఓ ఉమామహేశ్వరీల సారథ్యంలో విద్యాప్రణాళికలపై సమీక్ష జరిపారు. ఇందుకు సంబంధించి అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ మహిళా పోలీసులు అన్ని విభాగాల అధికారులు సమన్వయంగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖల అధికారులు చేపట్టాల్సిన కార్యచరణపై సమీక్ష జరిపారు. ముఖ్యంగా మండలంలో మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తూ అందుకు అనుగుణంగా ఉన్న పాఠశాలల్లో 3, 4, 5 తరగతులు విలీనం చేయడం జరుగుతుందన్నారు. మోడల్ పాఠశాలల్లో ప్రతి తరగతి ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలు పెంపొందించే విధంగా చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే విద్యార్థుల శాతాన్ని పెంపొందించేం దుకు ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. సచివాలయా ల్లో పనిచేసే ఉద్యోగులు సైతం వారి పరిధిలోని గ్రామాల్లో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కరించాలి

## - పి.హెచ్.సి ఎదుట హెల్త్ ఆఫీసర్ల నిరసన

**చౌడేపల్లిరూరల్ మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పని చేస్తూ గత రెండు సంవత్సరాలుగా జీతాల విషయంలో సమస్యలను ఎదుర్కొంటు న్నామని, రాష్ట్ర పిలుపుమేరకు గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రం ఎదుట కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ గత ఆరు సంవత్సరాలుగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లోని పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని ఎస్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ జరగాలన్నారు. పని ఆధారిత ప్రోత్సాహ కాలను క్రమబద్ధీకరించాలని సిపిఎఫ్ పునరుద్ధరించాలన్నారు. క్లినిక్ బకాయిలు వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలన్నారు. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని ఎఫ్ ఆర్ ఎస్ నుంచి సిహెచ్ఓ లను మినహా యింపు ఇవ్వాలన్నారు. హెచ్ ఆర్ ఏ పాలసీ ఇంక్రిమెంట్ ట్రాన్స్ఫర్ పితృత్వ సెలవులు వంటివి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ ఆఫీసర్లుగా ఆరు సంవత్సరాలు తర్వాత రెగ్యులర్ చేయాలన్నారు. అదేవిధంగా 2019 నుంచి గ్రామీణ ప్రాంతాల్లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న తాము గత రెండు సంవత్సరాలుగా జీతాల విషయంలో తీవ్ర నిరాశను ఎదుర్కొంటున్నామన్నారు. 2023లో ఎన్ హెచ్ ఉద్యోగులందరికీ 23% వేదన సవరణ ఇచ్చినప్పటికీ అప్పుడు తమకు వేతన సవరణ చేయకపోగా ప్రతినెల ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఇవ్వడంలో చేసిన తీవ్రద్యాయం వల్ల తాము కుటుంబాలు ఆర్థికమైన ఇబ్బందుల్లోకి వెళ్లిపోయామన్నారు. అలాగే 2023 జూలై నుంచి ఆన్లైన్ విధానంలో చెల్లింపులు జరిపిన పి.బి.ఐ లో ఉన్నటువంటి అవగతవకలు వలన తాము చాలా నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల వైద్యాధికారి పవన్ కుమార్కు అందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 14 మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.








## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకట హర చతుర్థి పూజలు హెూమం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకటహర చతుర్థి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న శ్రీ అంజయంజి గణపతి ఆలయం వద్ద సంకటహర చతుర్థి పూజలు. హెూమం పూర్ణాహుతి దేవస్థానం పౌరోహితులు అర్చకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపర్డెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## భూమన కరుణాకర్ రెడ్డికి దమ్ముంటే సవాల్ స్వీకరించాలి : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ సవాల్ విసిరిన మేరకు భువన కరుణాకర్ రెడ్డి గోశాల వద్దకు వస్తానన్న సవాలును నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు నిరసన కార్యక్రమాలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. హౌస్ అరెస్ట్ అని చెప్పి డ్రామా చేస్తున్న భూమున, వస్తానంటే ఎస్కార్ట్ ఏర్పాటు చేస్తామన్న తెలిపారు. భూమనకు లైవ్‌లో కాల్ చేసిన ఎమ్మెల్యే బొజ్జలు వెంకట సుధీర్ రెడ్డి కాల్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసత్య ప్రచారాలు ఇకనైనా మానుకోవాలని లేకపోతే దేవుడు కూడా క్షమించడని భూమనకు తెలిపిన కూటమి ప్రజాప్రతినిధులు తెలిపారు.



## పేడదెబ్బలు తొలగించాలి: ఈఓఆర్డీ శారదాదేవి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రహదారుల ప్రక్కన పేడదెబ్బలు తొలగించాలని ఈఓపిఆర్డీ శారదాదేవి అన్నారు. గురువారం మండలంలోని కోగిలేరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగునీటి కాలువలు తరచూ శుభ్రం చేయాలన్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్తా చెదారం వేయరాదని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారుల ప్రక్కన పేడ దిబ్బలు వేయరాదన్నారు. ఈ నెల 25వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పేడ దిబ్బలు వేసిన వారిని గుర్తించి తొలగింపనకు నిర్ణీత గడువు ఇచ్చినా వారిలో స్పందన రాకపోవడంతో జేసీబీ, ట్రాక్టర్ సహాయంతో కోగిలేరులో రహదారి ప్రక్కన వున్న పేడదిబ్బలను తొలగించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

## ఘనంగా ముత్తుకూరు పాఠశాల వార్షికోత్సవం

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని ముత్తుకూరు మండల పరిషత్ ప్రాథమిక



పాఠశాల వార్షికోత్సవం గురువారం తెలంగాణ నిర్వహించారు. నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్టియు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు బాబు రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి జ్ఞానం కేవలం విద్య ద్వారానే లభిస్తుందని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యని అభ్యసించి భవిష్యత్తులో ఉన్నది శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఒక భాగమని ప్రతి విద్యార్థి అని రంగాలు ఎదిగినప్పుడే భవిష్యత్తు బంగారు బాటవుతుందని కూడా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అలాగే ఎస్టియు ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్, డివిజనల్ కన్వీనర్ నారాయణస్వామి, సిఆర్సి హెడ్మాస్టర్ చంద్రయ్య, ఉపాధ్యాయులు, చంద్రశేఖర్ శకుంతల, వసంత,ఆర్థిక కార్యదర్శి శివ ప్రకాష్ బాబు, బయన్న, లక్ష్మీపతి, శ్రీనివాసులు, ఉష, నీరజ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సిపి మండల కమిటీ నియామకం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల వైయస్ఆర్ సిపిమండల కమిటీని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకుమాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధ్వర్యములో మండల కమిటీ నియమించినట్లు మండల అధ్యక్షుడు కొట్టాల చంద్రశేఖర్ రెడ్డితెలిపారు. ఇందులో భాగంగా మండల వైయస్ఆర్ సిపి ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి, కే.సురేష్ యాదవ్, ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బాలకృష్ణ, మురగయ్య, గోపాల్ యాదవ్, ఆర్.ఎస్.మస్తాన్, కార్యదర్శులుగా బి.కే. వినోద్, అహ్మద్ బాషా, మాతయ్య, మోహన్ నాయుడు, సిద్దిక్ భాష, టి.రాజామునీంద్ర,ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా వి. గురువారెడ్డి, బద్వేల్ నాగరాజ్,ముని రాజా, నాగభూషణంరెడ్డి, ఆనందయ్య, కృష్ణమూర్తి నాయుడు, శివకోటి, బాలాజీ, యన్.రాజయ్యను పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకుమండల పార్టీకమిటీని నిర్మించినట్లుకొట్టాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## వైకాపా మండల కార్యదర్శిగా సిద్దిక్ బాషా



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిఆదేశాల మేరకు కేంద్ర పార్టీ కార్యాలయము నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఎస్. సిద్దిక్ బాషా మాట్లాడుతూ తనకు ఈపదవిరావడానికి కృషిచేసిన,మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డిమోహిత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు, తనశక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. సిద్దిక్ బాషాను కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీకి అభినందనలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అగ్ని ప్రమాదాల వారోత్సవాల్లో భాగంగా గురువారం నాయుడుపేట అగ్నిమాపక కేంద్రం ఇన్చార్జి డివి రమణయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని నారాయణ హై స్కూల్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాలు,అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలను డెమో ద్వారా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట లీడింగ్ ఫైర్ మాన్ అమరావతి చంద్రబాబు, పలువురు ఫైర్ మెన్ లు, నారాయణ హై స్కూల్ ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనవద్దు

### -నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించండి
### -"శక్తి" టీం ఏఎస్ఐ ఎస్.గిరిజ సూచన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేసవి సెలవుల్లో విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా,నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించి..వ్యక్తిత్వ వికాసాన్ని అలాగే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని ఆదర్శంగా నిలవాలని"శక్తి"టీం మహిళా ఏఎస్ఐ ఎస్.గిరిజ విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు..గురువారం స్థానిక ఎస్వీ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు అధ్యక్షతన "శక్తి" టీం ఏఎస్ఐ గిరిజ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అదేవిధంగా "నైపుణ్యాభివృద్ధితోనే వ్యక్తిత్వ వికాసం వృద్ధి"అన్న కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఏఎస్ఐ గిరిజ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు,డ్రగ్స్ కు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా వారికి సరైన దిశా నిర్దేశం చేశారు. డ్రగ్స్,ఈవ్ టీజింగ్,ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు వంటి సమస్యలపై విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు మాట్లాడుతూ..విద్యార్థులు తెలియక తప్పు చేయడం వల్ల శిక్షలు అనుభవించడం,తద్వారా జీవితాలు ఏ విధంగా చెడిపోతాయో పోలీసులు అందిస్తున్న అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన,చట్టంపై గౌరవం తదితర అంశాలను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా హెడ్ కానిస్టేబుళ్ళు ఎస్సి.శాంతి, కానిస్టేబుళు ళ్ స్వాతి, శ్రావణి,నీరజ, అంజనమ్మ, కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఓజిలి, మేజర్ న్యూస్:**గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని పోషక విలువలతో కూడిన ఆహారాన్నే తీసుకోవాలని సిడిపిఓ కె.ఉమామహేశ్వరి. తెలిపారు. గురువారం మండలోని నెమళ్ళ పూడి గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిసి సిడిపిఓ కె. ఉమామహేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే పిల్లలు



ఆరోగ్యకరంగా పుడతారని అన్నారు. స్థానికంగా దొరికే మునగాకులో ఎక్కువ పోషక విలువలు ఉంటాయని, మునగాకు ఆరోగ్యానికి కూడా మంచిదని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్టుఫైడ్ రైస్ ను అందరూ వినియోగించుకోవాలని, గంజి పారవేయకుండా తాగడం గాని లేదా కుక్కర్లో అన్నం వండుకోవడం గానీ చేయాలని, దీని ద్వారా బియ్యంలో ఉన్న పోషక విలువలు శరీరానికి అందుతాయని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రాగి పిండి, అటుకులు, ఖర్జూరం చెక్కిలు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారన్నారు.కూరగాయాలు, పండ్లు, పప్పుదాన్యాలు, గుడ్లు వంటి వాటితో చేసిన అలంకరణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి, అంగనవాడి కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నరిగన్న సుధాకర్

**ఐరాల మేజర్‌న్యూస్:** బంగారు పాళ్యం వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్‌గా ఐరాల మండలం పరిధిలోని దీవీటి వారిపల్లి గ్రామం లో నివాసం ఉన్న నరిగన్న గారి సుధాకర్‌ను నియమతులైనారు. ఈసందర్భంగా ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ నేను తెలుగు దేశం పార్టీ చేసిన సేవలను గుర్తించి నామీద నమ్మకం ఉంచి నన్ను బంగారుపాళ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్‌గా ఎంపిక చేసి తద్వారా సేవలు అందించడానికి నాకు ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్‌కు, మంత్రి లోకేష్ బాబుకు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్‌కు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు, ఐరాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వడ్లపాటి గిరిధర్ బాబుకు, కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పూతలపట్టు నియోజకవర్గ కూటమి నాయకులకు, నాకు ధన్యవాదాలు తెలిపిన సహచరులు, మిత్రులకు ఈ ఉన్నతికి దోహదపడిన నా కుటుంబ సభ్యులకు నేను రుణపడి ఉంటాను అని అన్నారు. అదేవిదంగా అధిస్థానం ఆదేశాలు మేరకునేను ఈ అవకాశాన్ని వినియోగించుకుని నియోజకవర్గంలోని రైతులకు ముఖ్యంగా మామిడి రైతులకు వెన్నుదన్నుగా నిలచి వారి అభ్యున్నతికి నా శక్తి మేరకు కృషి చేస్తానని తెలియజేశారు.

## బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన - సిడిపిఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జైహింద్ పురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సిడిపిఓ శాంతి దుర్గ, గ్రేడ్‌వన్ సూపర్వైజర్ హరిత ఘనంగా నిర్వహించారు.



గర్భిణి స్త్రీలు, బాలింత తల్లులకు చిరు ధాన్యాలపై అవగాహన కల్పించారు. పోషక ఆహార విలువలు, మహిళలకు చిరు ధాన్యాల వల్ల అందే పోషక విలువలను వివరించారు. పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గురించి క్లుప్తంగా వివరించారు. ప్రతి ఒక్క మహిళ రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలోఐరన్ పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరు ధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీలు బాలింతలు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రంలో తమకు అమూల్యమైన సలహాలు సూచనలు అందజేస్తున్నారని ఆరోగ్య పోషక విలువలు, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు చర్యల గురించి తెలియజేస్తున్నారని. ప్రతి నెల రెండు పర్యాయములు పోషక విలువలు అందజేసే పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు వచ్చే ప్రతి లబ్ధిని తమకు చేకూరుస్తున్నారని, ఇంతటి గొప్ప పథకాన్ని అమలుపరుస్తున్న ప్రధానమంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు. స్వర్ణ. స్వరాజ్యలక్ష్మి హెల్పర్ ప్రమీల. గర్భవతులు. బాలింతలు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహిస్తున్నారు. 40వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు తేజ,పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్య దర్శి పేట చిరంజీవి, ఉదయ్, వెంకటరమణ యాదవ్, నవీన్,దినేష్ ముని చంద్ర, దినేష్, చందు, ప్రదీప్‌కుమార్, శ్రీను, ప్రభాకర్, నవీన్, రాజా, మునికుమార్, వీర మహిళలు,శారద, గాయత్రి, బత్తేమ్మ, పాల్గొన్నారు.



## టిడిపి మీడియా కోఆర్డినేటర్‌గా నాగమల్లి దుర్గాప్రసాద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు సమస్యలు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడానికి. పరిష్కారం చేయడానికి. శ్రీకాళహస్తి పాత్రికేయులు అందరు ఏకగ్రీవ ఆమోదంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో నాగమల్లి దుర్గాప్రసాద్ ఎంపిక చేయడం జరిగింది. మీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాళహస్తి పాత్రికేయులకు, టిడిపికి మధ్యవర్తిగా వ్యవహరించి పాత్రికేయులు అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తానని దుర్గాప్రసాద్ తెలిపారు. అనంతరం మీడియా కోఆర్డినేటర్‌గా ఎకగ్రీవంగా ఎంపికైన నాగమల్లి దుర్గాప్రసాద్‌ను సన్మానించారు.

## శ్రీ లక్ష్మీసమేత సీతారామాంజనేయస్వామి ఆలయం లో అన్నదానం



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** పేటలోని రాజగోపాలపురంలో ఉన్న శ్రీ లక్ష్మీసమేత సీతారామాంజనేయస్వామి ఆలయం వద్ద 12 రోజుల పాటు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చివరిరోజు ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయం వద్ద శ్రీరామనవమి ప్రారంభించి ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవం,వసంతోత్సవం, పారువేట ఉత్సవం, ఏకాంత సేవల పూజలను సైతం ఆలయం వద్ద ఎంతో వేడుకగా నిర్వహించారు. చివరిరోజు అన్నదాన కార్యక్రమంలో నాయుడుపేట పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు, పేదలు సైతం హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక కమిటీ సభ్యులు శేషం మునిగోపి, మునిమోహన్, పసుపులేటి లక్ష్మీపతి, యాదపల్లి జనార్ధన్‌యాదవ్, చిట్టేటి అంకయ్య, ఒబ్బు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



**చౌడేపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని కడియాల కుంట ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. బెంగళూరుకు చెందిన వేణుగోపాల్ (55), సదుము వద్దగల తిమ్మా నాయన పల్లి కి తమ బంధువులు ఇంటికి టు వీలర్ పై వెళుతూ ఉండగా, కడియాల కుంట ఆంజనేయస్వామి మలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరో టూవీలర్ ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో వేణుగోపాల్ తో పాటు మరో టూ వీలర్ కు చెందిన మండలంలోని లదిగాం రెడ్డప్ప (58),షఫీ(30) లకు గాయాలయ్యాయి. వారిలో షఫీ కి చెయ్యి విరిగిపోగా వేణుగోపాల్ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారందరిని 108 సేవల ద్వారా స్థానిక పోలీసులు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా 108 ఆలస్యంగా రావడంతో చౌడేపల్లికి చెందిన సీనియర్ విలేకరి కడియాల మహేష్ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేశారు.

## చలి వేంద్రం ఏర్పాటు



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వేసవి దృష్ట్యా నగరి పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రజలకు త్రాగు నీరు అందించడం కోసం డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విక్రమ్, ఇన్స్పెక్టర్, నగరి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ చలివేంద్రం ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గురువారం చలివేంద్రం ప్రారంభించారు. మహిళలకు, వేసవి తాపం తీర్చడానికి మజ్జిగ, నీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ వేసవి కాలంలో చలి వేంద్రం ఏర్పాటు చేసిన యువసేన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పేట శేఖర్ ను అభినందించారు. ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంఠ రమేష్, మహిళ అధ్యక్షురాలు సుమతి, నాయకులు వివేక్, రమేష్ బాబు, భాస్కర్ గౌడ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## మేనకూరు శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

**– దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరిన కట్టా సుధాకర్ రెడ్డి దంపతులు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండలంలోని మేనకోరు శివాలయం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత కట్టా సుధాకర్ రెడ్డి, నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి దంపతులు కోరారు. గురువారం నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో నాయుడుపేట జడ్పీటీసీ కట్టా జ్యోతి రెడ్డి, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత సుధాకర్ రెడ్డిలు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో సమావేశమై దేవదాయ అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మేనకూరు గ్రామంలో శివుని ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దంపతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.పూర్తయిన తర్వాత ఆలయాన్ని ప్రారంభించాలని మంత్రిని ఆహ్వానించారు. శివాలయం పరిధి లో ఉన్న కోనేరి అభివృద్ధి నిర్మాణ పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని వారు మంత్రిని అభ్యర్థించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా ఆనంద్ యాదవ్ జన్మదిన వేడుకలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గురువారం టిడిపి నేత ఆనంద్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకురాలు,మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ నివాసానికి వెళ్లి ఆనంద్ యాదవ్ ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ యాదవ్ కు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్సి. మునికృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక పలని థియేటర్ సమీపం లోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద తులసి యాదవ్ యూత్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు బిజి.కృష్ణ యాదవ్,దంపూరి భాస్కర్ యాదవ్, కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్,ధన శేఖర్ యాదవ్,మధు,శ్రీను యాదవ్,శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాలపై అవగాహన



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలంలోని ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశం కొరకు జిల్లా పరిషత్ ఓబులాయి పల్లి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎర్రం రెడ్డి పల్లి. రెడ్డిపల్లి ఓబులాయిపల్లి గిరిజన కాలనీలలో పర్యటించి విద్యార్థులను తల్లిదండ్రులను కలిసి ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని ఉచిత మధ్యాహ్న భోజన పథకం ఉచితంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ స్కాలర్షిప్లు అందిస్తున్నారని నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం పొంది ఉన్నత విద్యలు అభ్యసించాలని. తల్లిదండ్రులను విద్యార్థులను కోరారు. ఎర్రమరెడ్డిపల్లి రెడ్డిపల్లి ఓబులాయిపల్లి గిరిజన కాలనీల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను సుమారు 15 మంది విద్యార్థులను ఉన్నత పాఠశాలలో ప్రవేశం కొరకు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాల పంట సాగుపై ఒక రోజు శిక్షణ



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** చిరు ధాన్యాల సాగుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని పెనుమూరు మండలంలోని అట్లవారి పల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక శాస్త్రవేత్త సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి రైతు పోషక విలువలు కలిగిన పంట సాగును చేపట్టాలని, ఈ పంట సాగులో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ఏరువాక కేంద్రం చిత్తూరు వారి సౌజన్యంతో చిరుధాన్యాల సాగుపై రైతులకు సూచనలు మేలుకోలను వివరించారు. ముఖ్యంగా రైతులు చిరుధాన్యాలు వంటివి రాగి, కొర్రలు, సజ్జలు వంటి పంటలను సాగు చేసే మెలుకువలు పై రైతులకు అవగాహన కల్పించారు. ఒక ఎకరా వరి పంట సాగు చేసే రైతులకు అయ్యే నీటి ఖర్చుతో ఖర్చుతో, ఒక ఎకరా రాగి పంటకు రెండు కేజీల విత్తనాన్ని విత్తుకొని తక్కువ నీటి ఖర్చుతో ఐదు ఎకరాల రాగి పంటను సాగు చేయవచ్చు అని తెలిపారు. ఈ రాగి పంటకు పురుగులు, తెగుళ్లు, చాలా తక్కువగా వస్తాయన్నారు. కాబట్టి మండలంలోని మండలంలోని ప్రతి రైతు పోషక విలువలు కలిగిన ఆహార పంటలను సాగు చేయడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ తులసి, సర్పంచ్ దూది వెంకటేష్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రంలో ప్రజల అవస్థలు



**సూళ్లూరుపేటరూరల్, మేజర్ న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో ఐ.టి.డి. వారు ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రం. ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట డివిజన్ మొత్తానికి ఒకే ఆధార్ కేంద్రం కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దానికి తోడు సిబ్బంది సకాలంలో కార్యాలయానికి రాక పోవడంతో తల్లి తండ్రులు పసి పిల్లలతో ఎదురు చూడ వలసి వస్తుంది. అంతే కాకుండ దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి కూడ ఆధార్ నమోదు కాక పలు ఇబ్బందులు పడుతున్నారు. దానికి తోడు సిబ్బంది నిర్లక్షంగా వ్యవహారిసున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా సంబదిత అధికారులు చొరవ తీసుకుని ప్రజలకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సిహెచ్‌ఓలు తమ డిమాండ్ల సాధనకై నిరసన

**వి.కోట, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఓగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిహెచ్‌ఓ లు గురువారం తమ విధులను బహిష్కరించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. వైద్యాధికారిణి డాక్టర్ మాధవికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సామూహికంగా అందరూ సెలవు పెట్టి తమ విధులు బహిష్కరించినారు. గత రెండు సంవత్సరాలుగా వారి డిమాండ్లను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ, అధికారులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడం పై ఈ నిరసన చేస్తున్నట్లు వారు తెలిపారు. వారిని ఉద్యోగులగా కాకుండా కనీసం మనుష్యులుగా కూడా గుర్తించడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. వారి వేతనాల పట్ల స్పష్టమైన సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాచే సేవలు చేయించుకుంటూ, ప్రభుత్వం మా సేవలను గుర్తించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమములో అందరూ సి హెచ్ ఓ లు పాల్గొన్నారు.





# పారిశ్రామిక వేత్తలతో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ సమావేశం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థల ప్రతి నిధులు, పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధులతో, వాణిజ్య పారిశ్రామిక వేత్తలతో సమావేశమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా సభ్యులుఅన్నే జార్జ్ మ్యాథ్యూ, డా.మనోజ్ పాండా, రిత్విక్ పాండే, కేకే మిశ్రా, అమృత, ఆదిత్య పంత్, జ్యోతి నాగర్కోటి, అభయ్ మీనన్ తదితర సభ్యులుతో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, అడిషనల్ సెక్రటరీ ఫైనాన్స్ జె.నివాస్, ప్రిన్సిపాల్ సెక్రటరీ పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శశిభూషన్ కుమార్, డైరెక్టర్ పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కృష్ణతేజ, ప్రిన్సిపాల్ సెక్రటరీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సురేష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, జెసి శుభం బన్సల్ తదితరులు పాల్గొన్న సమావేశంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల గ్రామీణ స్థానిక సంస్థల నుండి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీలు పాల్గొనగా అర్బన్ లోకల్ బాడీస్ ప్రతినిధులు మునిసిపల్ మేయర్, చైర్మన్‌లు పాల్గొన్నారు. ప్రస్తుతం అమలవుతున్న వ్యవస్థపై వివరిస్తూ గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు కేంద్రం నుండి నిధుల విడుదల, ఆపన్న హస్తం కొరకు, పట్టణ స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ, మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు తదితర ముఖ్యమైన అంశాలపై కేంద్రం నుండి నిధుల విడుదల కోసం, ఆర్థిక సాయం కొరకు కమిషన్ దృష్టికి గ్రామీణ, పట్టణ స్థానికసంస్థల ప్రజా ప్రతినిధులు తీసుకెళ్ళారు. ఎంఎస్‌ఎంఈ, స్మాల్ అండ్ మీడియం పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు, పవర్ సబ్సిడీ మరింత నిధులు విడుదల చేయాలని, ఏపీ రీ ఆర్గనైజేషన్ పెండింగ్ అంశాలు, రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల అభివృద్ధికి సహకరించాలని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్, అసోచామ్, ఫ్యాప్సియా, డిఐసీసీఐ, ఎఫ్ఎస్ఎంఈ తదితర పారిశ్రామిక వేత్తలు కమిషన్‌ను కోరారు. గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వాణిజ్య పారిశ్రామికవేత్తల సూచనలు, అభిప్రాయాలను కమిషన్ పరిశీలిస్తుందని 16వ ఆర్థిక సంఘం చైర్మన్ తెలిపారు. సమావేశానికి హాజరైన పలువురు తమ సూచనలను సలహాలను లిఖిత పూర్వకంగా కమిషన్ చైర్మన్‌కు అందచేశారు.



# ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరు భేష్

(మొదటిపేజీ తరువాయి)



విధానంపై వివరించారు. తిరుపతి నగరంలో సేకరించిన తడి, పొడి చెత్త ద్వారా ఏర్పడిన పొడి చెత్త నిర్వహణ చేస్తారని, ఇందులో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలు తదితరాలను ప్రాసెసింగ్ చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు విక్రయిస్తారని, తడి చెత్తను నిర్వహణ చేసి కంపోస్టు ఎరువుగా మార్చి రైతులకు, ఉద్యానవనాలకు విక్రయిస్తారని, ఇక మార్కెట్ నుండి వెలువడే వ్యర్థాలు, హోటల్స్ నుండి సేకరించిన వ్యర్థాలను నిర్వహణ చేసి వంట గ్యాస్‌ను ఉత్పత్తి చేసి విక్రయించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ప్రతిరోజూ ఉత్పతి అయ్యే సుమారు 25 టన్నుల భవన నిర్మాణ వ్యర్థాలను నిర్వహణ చేసి ఆరు రకాలుగా గుల్ల, ఇసుకగా మారుస్తారని, ఇలా ఉత్పతి అయిన ఇసుక, గుల్ల తో పేవర్స్ తయారు చేస్తారని తెలిపారు. ప్రతిరోజూ తడి చెత్త 150 టన్నులు, 75 టన్నులు పొడి చెత్త నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ట్రీటెడ్ వేస్ట్ నీటిని పరిశ్రమలకు విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ సేవలను అభినందించి, పలు సూచనలు చేసిన ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి భక్తులకు టిటిడి అందిస్తున్న సేవలపై ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సంతృప్తిని వ్యక్తం చేసింది. గతంలో భక్తులకు అందిస్తున్న సేవలకు, ప్రస్తుతం అందిస్తున్న సేవలలో చాలా మార్పు కనిపిస్తోందని ఏపీ శాసనసభ అంచనాల కమిటీ ఛైర్మెన్ వేగుల్ల జోగేశ్వర రావు వెల్లడించారు. శ్రీవారి భక్తుల సేవ నిరంతరం సేవ అని, శ్రీవారి భక్తులకు మరింత నాణ్యంగా అందిస్తూ శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని సూచించారు. తిరుపతిలోని శ్రీపద్మావతీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ సభ్యులు, అధికారులు హాజరయ్యారు. ఏపీ అసెంబ్లీ అంచనాల కమిటీ ఛైర్మెన్ శ్రీ వేగుల్ల జోగేశ్వర రావు మాట్లాడుతూ, అంచనాల కమిటీ చేసిన పలు సూచనలను పరిగణలోకి తీసుకుని మరింత నాణ్యంగా సేవలు అందించాలని సూచించారు.

**వైద్య సేవలపై అభినందనలు...** ఇటీవల తాను శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చానని, అనుకోకుండా అనారోగ్యానికి గురై తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో చేరగా వైద్య సేవలు చాలా నాణ్యతగా, సేవాతత్వంతో అందించారని ఏపీ అంచనాల కమిటీ సభ్యులు పెన్మత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు సంతోషం వ్యక్తం చేశారు. అశ్విని ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు. టిటిడిలో అమలవుతున్న సేవలపై సభ్యులు సంతోషం వ్యక్తం చేయగా, పరిశుభ్రత, పారిశుధ్యం - తిరుమలలో పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందుతున్నాయన్నారు. వసతిగదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ ఉండాలని సభ్యులు సూచించారు.నవతరానికి శ్రీవారి వైభవాన్ని తెలియజేసేలా డిజిటల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. శ్రీవారి సేవ - రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు శ్రీవారి సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని టిటిడి ఈవో వెల్లడించారు. అదే విధంగా తిరుమలలో క్రమం తప్పకుండా టిటిడి సేవలపై ప్రకటనలు ఇవ్వాలని, టిటిడి వసతి గృహాలలో అన్ని చోట్ల వేంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారి చిత్రపటాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వామివారి కీర్తనలు, గోవింద నామావళిని రాత్రి 10 గం.ల వరకు వినిపించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరగా, టిటిడి ఈఓ సమాధానం ఇస్తూ, ఇప్పటికే ప్రత్యేక చర్యలు చేపట్టామని, మరింత పటిష్టంగా అమలు చేస్తామని ఈఓ చెప్పారు. తిరుమలలో వసతి గదుల నిర్మాణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఈవో సమాధానం ఇస్తూ, కాలం చెల్లిన భవనాల స్థానంలో కొత్త భవనాలు, మరమ్మత్తులు మినహా హైకోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపట్టలేదని వివరించారు. వసతి గదుల నిర్వహణపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నామని ఈవో తెలిపారు. కాషన్ డిపాజిట్‌ను భక్తులకు సకాలంలో చెల్లించేందుకు మరింత పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. వైకుంఠం-1, 2లలో భక్తులకు అందిస్తున్న అత్యవసర వైద్యసేవలపై సభ్యులు అడిగి తెలుసుకు న్నారు. శ్రీవాణి ట్రస్ట్‌పై సభ్యులు అడిగిన సమాచారాన్ని సభ్యులకు ఈవో తెలియజేశారు. టిటిడి ఆధ్వర్యంలో చేస్తున్న స్వామివారి, అమ్మవారి రాతి విగ్రహాల తయారీ, పంపిణీ వివరాలను సభ్యులు అడగగా, ఈఓ మాట్లాడుతూ హిందూ ఆలయాలకు 5 అడుగుల లోపు స్వామివారు, అమ్మవారి విగ్రహాలను ఉచితంగా అందిస్తామని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, మత్స్య కారుల ప్రాంతాలలో ఉచితంగా సప్లయ్ చేస్తామన్నారు. తిరుమలలో భక్తులకు అందిస్తున్న సేవలపై శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి ఏపీ అంచనాల కమిటీ సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ అంచనాల కమిటీ సభ్యులు భూమా అఖిలప్రియ, నిమ్మక జయకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, డా. వాల్మీకి పార్థసారథి, పాశిం సునీల్ కుమార్, ఏలూరు సాంబశివరావు, వరుదు కళ్యాణి, పెన్మత్స వరాహా వెంకటసూర్య నారాయణ రాజు, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ తదితర అదికారులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్ని ఓ బాధ్యతాయుత వేదికగా భావించాలి

### జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** సామాజిక మాధ్యమాల్ని ఓ బాధ్యతాయుత వేదికగా వాడాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. సామాజిక మాధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధమైన వ్యాఖ్యలు సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై చిత్తూరు జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌పై సామాజిక మాధ్యమంలో వైస్సార్సీపీ పార్టీకి చెందిన కృష్ణవేణి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మంత్రి నారా లోకేష్ ఫోటోలను మార్ఫింగ్ చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ట్విట్టర్‌లో పోస్ట్ చేసారు. దీనిపై చిత్తూరు పట్టణములో ఉన్నటువంటి శ్రీనివాస బాబు తమ అభిమాన



నాయకుడు మంత్రి నారా లోకేష్‌పై ఒక పార్టీకి చెందిన మహిళ, సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ ఇలా అసభ్యకరమార్ఫింగ్ ఫోటోలు తమ నాయకుడిని అప్రదిష్టపాలు చేస్తూ సామాజిక మాధ్యమాన్ని వేదికగా చేసిన పోస్టింగ్‌పై బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు చిత్తూరు 1వ పట్టణ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ కేసు నమోదు చేసారు. ఇందులో భాగంగా ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు ఒక సమాచారం పంచుకునే వేదిక. వాటిని బాధ్యతగా వాడుకోవాలని ఎవరి మనోభావాలను దెబ్బతీయకుండా అభిప్రాయం తెలియచేయాలని, సమాజానికి అవగాహన కలిగించేలా, చైతన్యం తీసుకురాగల విషయాలను ప్రచారం చేయాలని, నిబంధనలు, చట్టాలు పాటిస్తూ సోషల్ మీడియా వేదికలను వినియోగించుకోవాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,సామాజిక మాధ్యమాల వాడకంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఈ వేదికలలో ఇతరులను కించపరిచేలా, అవమానించేందుకు, లేదా తప్పుడు సమాచారాన్ని వ్యాపింపజేయడానికి లేదా మత, కుల, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వేధింపులు, బెదిరింపులు చేసేలా ఉపయోగించకూడదని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# బిజెపి అధికార బలంతో కాంగ్రెస్ను అణిచివేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదు

**- జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల నిరసన**
**- సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి**

**తిరుపతి రెవిన్యూ, శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్నామనని ఇకపై తామేఉంటామన్న బరితెగింపుతో బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులపై చార్జిషీట్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ కి వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి అధికార బలంతో రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి ఇష్టానుసారం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తన ఆధీనంలో ఉన్న ఈ డి, సి బి ఐ, ఎన్ ఐ ఏ వంటి జాతీయ దర్యాప్తు సంస్థలను తనకు ఊడిగం చేసే సంస్థలుగా మార్చుకుంటోందని మండిపడ్డారు. బిజెపి అనుసరిస్తున్న జాతీయ, ప్రజా వ్యతిరేక విధానాలను పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలన్న దుర్మార్గపు ఆలోచనతో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఇది అప్రజాస్వామికమని తెలిపారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బిజెపి నిజస్వరూపాన్ని బట్టబయలు చేసేలా పోరాటాలు చేస్తామన్నారు. ప్రజా చైతన్యంతో బిజెపిని గద్దె దించుతామని హెచ్చరించారు. పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నందుకు రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయించి ఆయనను పార్లమెంటు నుంచి బయటకు పంపేందుకు కుట్ర చేశారన్నారు. తాజాగా నేషనల్ హెరాల్డ్ ఆస్తులు జప్తు చేయడమే కాకుండా పార్టీ నేతలను కూడా జైల్లో పెట్టడానికి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్లో లింకు పెట్టి పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేయడం వెనుక బిజెపి అసలు రంగు బట్టబయలవుతోందన్నారు.

కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు మాట్లా డుతూ భారతదేశానికి స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన నేతలున్న కాంగ్రెస్ పార్టీని అక్రమ కేసులతో బెదిరించాలనుకోవడం బిజెపి మానుకోవాలన్నారు. లేని పక్షంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధమవుతుందన్నారు. దేశంలో మతతత్వ పోకడలతో అశాంతిని అబద్రతను సృష్టించి ప్రజలు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితులు కల్పిస్తున్నారని విమర్శించారు. పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మోడీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మతోన్మాద చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రజలను విభజించి పాలించడంలో బిజెపి, బ్రిటిష్ వారిని మించిపోతోందని ఆరోపించారు. ఇప్పటికే బిజెపికి వ్యతిరేకంగా యావత్ భారత ప్రజలు ఒక్కటవుతున్నారని త్వరలోనే ఆ పార్టీకి సరైన గుణపాఠం నేర్పిస్తారని హెచ్చరించారు. కార్మిక, కర్షక, విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కొత్త చట్టాలను తీసుకువచ్చి ప్రజాస్వామ్యంపై కొరడా ఝుళిపించడానికి బిజెపి సిద్ధమవుతుం దన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ జాతీయ నాయకుల పై కేసులు బనాయించడం జరుగుతోందన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసిహులు మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి ఒక్కటే కొనసాగాలన్నట్లుగా నియంతృత్వపు పోకడలకు పోతోందని ఆరోపించారు




ప్రజాస్వామ్య దేశంలో. నియంతృత్వానికి తావు లేదన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను తప్పుడు కేసులతో బెదిరించడం, ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రలోభాలకు గురిచేసి తమ పార్టీ తీర్థం పుచ్చుకునేలా చేయడం, కూటమి పేరుతో ప్రాంతీయ పార్టీలను లోబరుచుకోవడం బిజెపికే సాధ్యమవుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలప దామోదర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు చెంగల్రాయలు, తలారి గోపి, నగర కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు తవన్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.